బోడసకుర్రులో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - అల్లవరం

బోడసకురు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బుధవారం అమలాపురం కిమ్స్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందజేసిన కిమ్స్ ఆసుపత్రి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం డాక్టర్లు గ్రామ ప్రజలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, పంచాయతీ కార్యదర్శి బి.ఆదిశంకరం, విహెచ్.సంతోష్, అనుదీప్, భావన, శరణ్య, మోహన నాగ విష్ణు, కీర్తి సాత్విక, విలేజి హెల్త్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద ఏదీ?

- నిరుపయోగంగా సంపద కేంద్రాలు
- గ్రామాలలో దర్శనమిస్తున్న చెత్త కుప్పలు
- మూలనపడ్డ స్వచ్ఛభారత్ రిక్షాలు
- చిన్న పంచాయతీలకు చెత్త సేకరణ భారంగా మారిన వైనం

పేరవరంలో నిరుపయోగంగా ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం(ఇన్‌సెట్)లో రోడ్డు చెంతనే చెత్త

ప్రజాశక్తి - ఆత్రేయపురం

చెత్త నుంచి సంపద సష్టించి దాని ద్వారా గ్రామపంచాయతీలకు నిధులు సమకూర్చి గ్రామాలను అభివద్ధి పథంలో నడిపించాలన్న లక్ష్యంతో ఉపాధి హామీ చట్టంలో గ్రామాలలో సంపద కేంద్రాలను రూ.లక్షలతో నిర్మించిన వర్మీక పోస్ట్ కేంద్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. చెత్త సేకరణకు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పంపిణీ చేసిన రిక్షాలు పాడైపోయి తుక్కుగా తుప్పుగా మిగిలాయి. గ్రామాలలో సేకరించిన చెత్తను ఊరి చివర పోసి నిప్పు పెట్టి పర్యావరణకు హాని కలిగిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి తద్వారా తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారుచేసి రైతులకు విక్రయించి తద్వారా పండించిన పంటలను తింటే ఆరోగ్యకరంగా ఉంటాం అన్నదే ప్రభుత్వ లక్ష్యం కానీ అది నేటికీ నెరవేరడం లేదు. వివరాల్లోకి వెళితే మండలంలోని 17 గ్రామపంచాయతీలు ఉండగా నాలుగు మేజర్ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో ర్యాలీ గ్రామపంచాయతీ అత్యధిక జనాభా గల గ్రామం 17 గ్రామాలలో నాలుగు గ్రామాలు మినహా 13 గ్రామాలకు చెత్త నుండి సంపద సష్టించే కేంద్రాలను నిర్మించారు. అవి నిరుపయోగంగానే ఉన్నాయి. మండల కేంద్రం ఆత్రేయపురంలో సంపద కేంద్రం లేదు. ప్రతీ రోజు ఇంటింటికీ వచ్చి ట్రాక్టర్ చెత్తను సేకరిస్తుంది. ఈ చెత్తను నేరుగా గోదావరిలో డంప్ చేస్తున్నారు. పేరవరం గ్రామం లో సంపద కేంద్రం ఉన్నప్పటికీ సేకరించిన చెత్తను ఊరి చివర రోడ్డు చెంతని డంప్ చేస్తున్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ కవర్లు మరియు బాటిల్స్ వాడకం బాగా పెరిగిపోయి ఈ పరిసరాల్లో చూసిన చెత్తాచెదారాలే దర్శనమిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల సమయంలో మండలానికి 30 వేల డస్ట్ బిన్లు వచ్చాయి. వాటిని ఇటీవలే 17 గ్రామాలలో కుటుంబానికి రెండు చొప్పున పంపిణీ చేశారు. వాటిని ఇంటి అవసరాలకు వాడుకుంటున్నారు.కానీ నేటికీ ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో వారు తడి చెత్త, పొడి చెత్తను సంచుల్లో వేయడంతో రిక్షాలు, ట్రాక్టర్లలో వేయడంతో దానిని పారిశుధ్య సిబ్బంది చెత్తను వేరు చేయడం ఇబ్బందిగా తయారైంది. ఈ చెత్తను నేరుగా తీసుకెళ్లి ఊరి చివర వేస్తున్నారు. ఇప్పటివరకు వర్మీ కంపోస్ట్ తయారు చేయడం ద్వారా ఒక్క రూపాయి కూడా వచ్చిన దాఖలు లేవు. పంచాయతీ కార్యదర్శులు మాత్రం ఆదాయం సమకూరినట్లు కాగితాల్లో చూపించడం గమనార్హం. ప్రతి శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాలు మండల కేంద్రానికి పరిమితం అవ్వడంతో గ్రామాలలో అపరిశుభ్రత ఎప్పటిలాగే తాండవిస్తోంది..

ఆత్రేయపురంలో తుప్పు పట్టిపోతున్న చెత్త సేకరణ రిక్షాలు

డ్రెయినేజీలోనే చెత్తాచెదారాలు

గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం సర్వసాధారణం అవడంతో డ్రెయినేజీలో ఎక్కడ చూసినా చెత్తాచెదారాలతో పాటు ప్లాస్టిక్ దర్శనమిస్తోంది దీంతో మురుగునీరు ముందుకి పారక దోమలు వృద్ధి చెంది వాటి బారిన పడి గ్రామీణ ప్రాంత ప్రజలు రోగాల పాలవుతున్నారు. దోమలను నిర్మూలించినందుకు ప్రభుత్వం ఇచ్చిన పాకింగ్ మిషన్లు మరమ్మతులకు గురవడంతో మూలకు చేరాయి. వీటిని రిపేర్ చేసేందుకు పంచాయతీ అధికారులకు తలకు భారంగా మారింది.

వేధిస్తున్న సిబ్బంది కొరత

స్వచ్ఛభారత్ మిషన్లో మండలంలోని 17 గ్రామాలకు 84 రిక్షాలను పంపిణీ చేశారు. వీటికి అప్పట్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా క్లీన్ అంబాసిడర్లను నియమించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఒక్కొక్కరికి రూ.6 వేలు ఇచ్చేది మిగతా రూ.3 వేలు పంచాయతీ నుంచి ఇచ్చేవారు కానీ స్వచ్ఛభారత్ మిషన్ రూ.6 వేలు నిలిపివేయడంతో పంచాయతీలకు భారంగా మారింది. దీంతో వాహనాలలో చెత్తను తరలించి ఊరి చివర డంప్ చేస్తున్నారు.

ఇంటింటికీ డస్ట్ బిన్లు పంపిణీ చేశాం

మండలంలోని 17 గ్రామాలలో ఇంటింటికి డస్ట్ బిన్లు పంపిణీ చేసి తడి, పొడి చెత్త వేరువేరుగా వేయాలంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. స్వచ్ఛభారత్ మిషన్లో వచ్చిన రిక్షాల ద్వారా చెత్తను సేకరిస్తున్నాం. వర్మీ కంపోస్ట్ తయారు చేయడానికి ఇప్పటికే పారిశుధ్య సిబ్బందికి అవగాహన కల్పించాం. గ్రామాలలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించి వాటి వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నాం. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుబడినందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం.

-యు.చంద్రశేఖర్,
మండల పంచాయతీ విస్తరణ అధికారి, ఆత్రేయపురం

ఎ.వేమవరం లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు

ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని, దీని కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధపడాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమలాపురం మండలంలో బండారులంక, ఎ.వేమవరం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఆరు వారాలుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నా ఒక్కరోజు వేతనం కూడా ప్రభుత్వం చెల్లించలేదన్నారు. దీంతో కూలీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే కూలి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి మోడీకి కోపం వచ్చిన ప్పుడల్లా ఉపాధి చట్టాన్ని ఎత్తి వేస్తామని అంటున్నారన్నారు. గ్రామాల్లో ఉన్న పెత్తందారులు కూడా అదేమాట అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిల్లోనూ ఈ చట్టం రద్దు కాకుండా పోరాటం చేస్తామన్నారు. ఈ చట్టాన్ని కాపాడుకుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందన్నారు. ఉపాధి కార్మికులకు పనిదినాలు 200 రోజులు పెంచాలని, కూలి రేట్లు రూ.600 పెంచాలని, గతంలో మాదిరిగా పే స్లిప్‌లు అందించాలన్నారు. ప్రమాద వశాత్తు మరణిస్తే వారికి రూ.5లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.శివ, దైవకృప, పెట్టా ఆనందరావు, అనంతలక్ష్మి, సరళ, రాజు, పార్వతి, కృప తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా సందర్శించారు. ఈ సందర్భంగా కేశవరం ఉన్నత పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్‌వాల్, అసంపూర్తిగా ఉన్న తరగతి గదుల నిర్మాణంపై ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించి ఎస్టిమేషన్లు తయారుచేసి అందజేయాలని సమగ్ర శిక్ష సైట్ ఇంజినీర్ సూర్యనారాయణ కు సూచించారు. పదవ తరగతి సప్లమెంటరీ విద్యార్థులను పరీక్షలు రాస్తున్నారా లేదా అనే విషయంపై ఆయన పాఠశాల హెచ్ఎం మాలతిని ఆరాతీశారు. డిఇఒ వెంట ఎంఇఒలు నాయుడు రామచంద్రరావు, చింత వెంకటసోమిరెడ్డి, పీడీ రామకృష్ణ, పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

కేశవరం పాఠశాలలో వివరాలు తెలుసుకుంటున్న డిఇఒ

పంటబోదెలో పూడిక తొలగించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

సాగునీటి కాలువల పరిధిలో పంటబోదె పూడిక తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. మండలానికి చెందిన కాలువ నుంచి సూర్యారావుపేట వెళ్లే పంటబోదెను మండల కూటమి నాయకులతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ డ్రెయినేజీని గాని, పంట బోదెలు గాని వ్యర్థ పదార్థాలతో పాడు చేయవద్దన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వ్యర్థపదార్థాలు, ప్లాస్టిక్‌లతో కాలువలు, డ్రెయినేజీలు, కల్వర్టులు మూసుకుపోతాయని తెలిపారు. అంతేకాకుండా వీటి ద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురి అవుతారన్నారు. అలాగే రైతులు తమ పంటల సాగులో ఈ వ్యర్థాలు కలవడంతో భారీగా నష్టపోతారన్నారు. దీనిపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉంటూ శుభ్రతకు సహకరించాలన్నారు. మండలంలో ప్రతి గ్రామ పరిధిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని స్థానిక అధికార యంత్రాంగం పంట బోదులు, డ్రెయినేజీలు శుభ్రం చేయించాలని ఆయన అన్నారు. అందుకు ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని ఎంపిడిఒ రాజు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలమూరు ఇన్‌ఛార్జి సెక్రెటరీ కృష్ణ, చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ గారపాటి శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, మాజీ ఎంఎంసి ఛైర్మన్ ఈదల నల్లబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



రీసర్వేతో భూ వివాదాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి - అమలాపురం

రీ సర్వే దస్త్రాల డిజిటలైజేషన్తోనే భూవివాదాలకు అడ్డుకట్ట పడుతుందని కోర్టుల్లో భూ వివాదాలు తగ్గుముఖం పడతాయని వందేళ్ల తర్వాత జరుగుతున్న భూముల సర్వే కావటంతో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని జెసి టి.నిషాంతి అధికారులకు సూచించారు. బుధవారం అమరావతి నుండి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి .జయలక్ష్మి ముఖ్య కార్యదర్శి ప్రభాకర్ రెడ్డిలు వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే పైలట్ రెండో దశ పురోగతి ప్రాధాన్యత ప్రాజెక్టులకు భూసేకరణ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు భూముల క్రమబద్ధీకరణ - 2025, అందరికీ ఇల్లు నీటి తీరువ వసూళ్ళు అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బంది కొరత, నిధుల సమస్యను అధిగమించడంపై దష్టి పెట్టి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దన్నారు. రైతులు, భూ యాజమానులకు నోటీసుల జారీ చేస్తూ గ్రామంలో ప్రైవేట్, ప్రభుత్వ, భూములకు, రైతుల సమక్షంలోనే కొలతలు వేసి హద్దులు నిర్ణయించాలని, రీసర్వే ద్వారా అన్ని భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుం దన్నారు. నిర్దేశిత క్యాలెండర్ ప్రకారం రెండో దశ సర్వే అత్యంత కచ్చితత్వంతో దశలవారీగా పూర్తి చే యాలని ఆదేశించారు. భూముల క్రమబద్ధీకరణ-2025 క్రింద అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న నిజమైన అర్హులను గుర్తించి హక్కులు సంక్రమింపచేయాలని సూచించారు. వివిధ లేఔట్లలో లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వగా మిగిలిన 1.5 సెంట్ల స్థలాలను సర్వే ద్వారా గుర్తించి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అభీష్టానికి అనుగుణంగా కేటాయించాలన్నారు. గతంలో మంజూరు చేసిన నివేశన స్థలాల డేటా ఆధారంగా ప్రస్తుత కొత్త దరఖాసుదారుల వివరాలను సూపర్ క్రాస్ చెక్ చేస్తూ నిజమైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు.అందరికీ ఇల్లు దరఖాస్తులను సచివాలయ ఆన్లైన్ ద్వారా స్వీకరించాలని సూచించారు. గ్రామ మండల, సర్వేయర్లు రీ సర్వే డీటీలు, తహశీల్దార్లు తమ తమ లాగిన్ ల ద్వారా ఆన్లైన్ డేటాను ఎప్పటికప్పుడు ఎంట్రీ చేస్తూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఉద్యోగుల బదిలీలను నిబంధనలకు అనుగుణంగా రూపొందించి ఆమోదం కొరకు సమర్పించాలన్నారు. నీటి తీరువ వసూళ్ల డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. రీసర్వే కి సంబంధించి క్షేత్రస్థాయి సర్వే గ్రామ బ్లాక్ సరి హద్దులు గుర్తింపు ప్రభుత్వ భూములు గ్రౌండ్ ట్రూథింక్ ప్రక్రియలను సమాంతరంగా నిర్వహిస్తూ రెవెన్యూ రికార్డులను స్వచ్ఛీకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ రాజకుమారి, ఆర్‌డిఒ లు పి.శ్రీకర్, కె.మాధవి, డి.అఖిల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కె.ప్రభాకర్, ఎస్‌డిసి పి.కృష్ణమూర్తి, ఎఒ కాశీ విశ్వేశ్వరరావు, సూపరింటెండెంట్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

రేషన్ దుకాణం పరిశీలన

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.మూలపొలం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న యర్రగరువు గ్రామంలో రేషన్ షాప్ ను వైసిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ నిర్వహిస్తున్న జగడం సత్తిబాబును బుధవారం వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ రేవు అప్పారావు ఆధ్వర్యంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ కాశి షర్మిల, 5వ వార్డు పంచాయతీ మెంబర్ రేవు మంగాదేవి సమక్షంలో రేషన్ డీలను ప్రశ్నించారు. రేషన్ సరుకులు ఇచ్చే విధానం గురించి డీలర్ సత్తిబాబును అడిగి తెలుసుకున్నారు. సత్తిబాబు మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ రేషన్ ఇస్తామన్నార. మిగతా రోజులలో బయోమెట్రిక్ మిషన్ పనిచేయదని అన్నారు. రేవు అప్పారావు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి, వృద్ధులు, వికలాంగులకు, అనారోగ్యం ఉన్న వారికి రేషన్ సరుకులు ఇంటకి సరఫరా చేయాలన్నారు. రేషన్ పంపిణీ డోర్ డెలివరీ చేస్తున్న వాహనాలను జూన్ 1వ తేదీ నుంచి నిలుపుదల చేస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రకటించారన్నారు. ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఉన్న ఫలంగా రేషన్ వెహికల్ రద్దు చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. అనంతరం వినతిపత్రాన్ని రేషన్ డీలర్ కు అందజేసి, పై అధికారులకు తెలియజేయాలన్నారు. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాకపల్లి వెంకట్రావు, వడ్డి ఏడుకొండలు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

ముమ్మిడివరంలో రాజీవ్ చిత్రపటానికి నాయకుల నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **ముమ్మిడివరం:** భారతదేశం శాస్త్ర సాంకేతిక, కంప్యూటర్ రంగాలలో త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని ముమ్మిడివరం కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో వడ్డీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత రాజీవ్ చిత్రపటానికి జగ్గప రాజు, పాలేపు ధర్మారావులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పి.ఉదయ భాస్కర వర్మ, దివి వెంకన్న బాబు, మల్లాడి గోపి లతో పాటు పలువురు పాల్గొన్నారు. **మండపేట:** ఏడిదలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాడిశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సత్యనారాయణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈదేశ అభివృద్ధి కోసం పాటు పడిన గొప్ప మహానేత అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు జి.రామ చంద్రరావు, ముగ్గళ్ల శ్రీను, పర్వతిన వీర వెంకట సత్యనారాయణ, మేకా జగద్గురు, జొన్నడ ప్రసాద్, కుచ్చు బాబీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసలో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెయ్యూరు శ్రీనివాసా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇఎపిసెట్-2025 ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ మాట్లాడుతూ కళాశాలలో ఈ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు ఈ నెల 27 వతేదీ వరకు నిర్వహిస్తారన్నారు. విద్యార్థులందరకూ తగిన మౌలిక వసతులు కల్పించామని బుధవారం ఉదయం జరిగిన ప్రవేశ పరీక్షకు 202 మందికి గానూ 187 మంది, మధ్యాహ్నం జరిగిన ప్రవేశపరీక్షలు కు 202 విద్యార్థులకు గానూ 192 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. 24 మంది విద్యార్థులు గైర్హాజరైనారని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షల సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన సదుపాయములను వర్మ తో పాటు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది ప్రత్యేకంగా పర్యవేక్షించారు.

పరీక్షకు హాజరైన విద్యార్థులు

సాయం అందజేస్తున్న శివకుమార్ తదితరులు

శెట్టిబలిజ యువశక్తి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - రాజోలు

ఆపదలోవున్న పేదలకు ఆర్థికంగా సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ సేవలు అభినందనీయమని మాజీ రాష్ట్ర ప్రభుత్వ నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ అన్నారు.గత కొంతకాలంగా కిడ్నీల సమస్యతో బాధపడుతున్న సఖినేటిపల్లి మండలం మోరిపోడు గ్రామానికి చెందిన రాచపల్లి దుర్గాప్రసాద్ కు గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ రూ.20 వేల సమకూర్చింది. రాజోలు ఎంపిపి కేతా శ్రీను, మాజీ నెడ్ కాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గుబ్బల శ్రీనివాస్, దొంగ మహేష్, బైరిశెట్టి వెంకట రమణ ,పెద్దలు బి. పథ్వీ, తాడి సహదేవ్, చెల్లుబోయిన శ్రీనివాస్, గుర్రం నాగ వెంకట రాజు, అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట ఎజిపిగా జిపి.నాయుడు

ప్రజాశక్తి - కొత్తపేట

: ప్రభుత్వ సహా న్యాయవాదిగా కొత్తపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది గాలిదేవర పుల్లయ్య నాయుడు నియమితులైనట్లు ఎపి లా సెక్రటరీ జి.ప్రతిభాదేవి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపేట సివిల్ జడ్జిస్ కోర్టు (సీనియర్, జూనియర్ డివిజన్) లలో ఎజి.పిగా ప్రభుత్వము తరపున అన్ని సివిల్ దావాలకు న్యాయవాదిగా పనిచేస్తారన్నారు. గతంలో 2005 నుంచి 2012 ,2015 నుంచి 2019 వరకు ప్రభుత్వ న్యాయ వాదిగా నాయుడుకు పనిచేసిన అనుభవం ఉందన్నారు. నాయుడు తిరిగి ఎజిపిగా నియమితులయ్యారని, మూడేళ్లు ఎజిపిగా కొనసాగుతారని తెలిపారు.



జిపి.నాయుడు

'చలో విజయవాడ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్ మహా సభ ను విజయవంతంగా చేయాలని జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహా సభ పోస్టర్ ను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరబాబు, మల్లి బాబు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ జూన్ 5 న విజయవాడ ఇందిర మున్సిపల్ స్టేడియంలో జరిగే మహా సభ కు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు విజయవాడ కుమార్, రాజోలు ఎపిజిఇఎ అధ్యక్షులు శ్రీనివాస్ తో పాటు వివిధ శాఖ ల ఉద్యోగులు పాల్గొన్నారు.

సాయిరామ్ విద్యానికేతన్‌కు బెస్ట్ స్కూల్ అవార్డు

ప్రజాశక్తి-ఐ పోలవరం

గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్ హైస్కూల్‌కు బెస్ట్ స్కూల్ అవార్డు లభించింది. గత మూడు సంవత్సరములుగా లీడ్ ఇంటర్నేషనల్ కరిక్యులంను అన్ని క్లాస్ రూములలో సాంకేతికతను జోడించి ట్యాబ్, స్మార్ట్ టీవీతో అనుసంధానించి విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరచడంలో,విద్యార్థుల నైపుణ్యాలను స్టేట్ లీడ్ అకాడమి బృందం బుధవారం పరిశీలించింది. వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. లీడ్ స్కూల్స్ అవార్డ్స్ లో భాగంగా గుత్తెనదీవి సాయిరామ్ విద్యానికేతన్ హైస్కూల్‌కు బెస్ట్ స్కూల్ గా గుర్తించారు. ఈ అవార్డును స్టేట్ లీడ్ అకాడమిక్ అడ్వైజర్ లక్ష్మణ్ వారణాసి, స్టేట్ సీనియర్ కీ అకౌంట్ మేనేజర్ మోహన్ యాంద్ర వీరు చేతుల మీదుగా ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నంకి అందజేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందిం చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం నుంచి లీడ్ ఆధ్వర్యంలో ఐఐటి ఫౌండేషన్ కోర్స్ ను ప్రవేశపెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్పాండెంట్, లీడ్ స్కూల్ అకాడమిక్ కోఆర్డినేటర్ నాటి ధనరాజు స్కూల్ క్యాంపస్ ఇన్‌చార్జి బొమ్మిడి నాగేంద్ర వర్మ, స్టేట్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ ఉదయ్ గవర పాల్గొన్నారు.

స్టేట్‌లీడ్ అకడమిక్ అడ్వైజర్ ద్వారా అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపల్ సీతారత్నం

యోగాతో ఆరోగ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, పాల్గొన్న జెసి ఇతర అధికారులు

ప్రజాశక్తి - అమలాపురం

ప్రపంచానికి భారతదేశం యోగాను అందించి సమకాలీన జీవన ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారమార్గం చూపిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-2025'ను పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వ హించే కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టి ప్రారంభించారు.కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది సంవత్సరాల భారతీయ వారసత్వమైన యోగా విశిష్ట ప్రక్రియను ప్రతి ఇంట్లో అను సరించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. యోగాభ్యా సన ప్రయోజనాలపై వెల్లడైన శాస్త్రీయ ఆధారాల కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయం మేరకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపు కుంటున్నారన్నారు. ప్రతి కుటుంబం లోనూ యోగా భ్యాసం జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకోవాలన్నారు. వ్యాయామం మన తెలివితేటలు, జ్ఞానం పెరగ డానికి మన మెదడును మనమే నియంత్రణ చేసుకునే ప్రక్రియన్నారు.ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం ఇతివృత్తంతో యోగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన యోగా ద్వారా సాకారం అవు తుందన్నారు. జూన్ 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జెసి టి.నిషాంతి మాట్లాడుతూ యోగా శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును సాధించడానికి చక్కటి మార్గమన్నారు. యోగా మనసు శరీరం ఆత్మలను కలిపే ఒక ప్రక్రియనీ ,శ్రేయస్సు సమతుల్యత ను ప్రోత్స హిస్తుందన్నారు. యోగ సాధన వల్ల బహుళ ప్రయో జనాలు ఆరోగ్యపరంగా సమకూరతాయన్నారు. యోగ ప్రక్రియ వ్యాయామం శ్వాసక్రియ, ధ్యానం అనే మూడు ప్రధాన అంశాల పై ఆధారపడి ఉంటుందన్నారు. యోగా క్రమం తప్పకుండా సాధన చేస్తే శారీరక మానసిక భావోద్వేగ శ్రేయస్సును సాధిం చడానికి శక్తివంతమైన అధునాతన క్రమశిక్షణగా మారుతుందన్నారు. మే 27న మాస్ ర్యాలీ ప్రజా ప్రతినిధు లతో నిర్వహి స్తారని మే 28న మండల స్థాయిలో ర్యాలీ ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు, తహశీల్దార్లతో నిర్వహిస్తారని జూన్ 4న మున్సిపల్ గ్రామస్థాయి లో ర్యాలీలు ఉంటాయని, జూన్ 5 నుంచి 14 వరకు స్వయం సహాయక సంఘాలు స్టూడెంట్స్ యూత్ సీనియర్ సిటిజన్స్ కు శిక్షణ కార్యక్ర మాలు ఉంటాయని అన్నారు. అదేవిధంగా యోగ సాంగ్స్ పెయింటింగ్స్ పై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు జూన్ 21న ప్రదానం చేస్తారన్నారు. యోగ రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుందన్నారు. వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు ఎముకల వ్యాధి వంటి సమస్య లను నివారించడంలో సహాయ పడుతుందన్నారు. ఆధునిక జీవనశైలిలో యోగాను రోజువారి దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ప్రసాద్, డిఆర్‌ఒ రాజకుమారి, యోగ మాస్టర్ దుర్గాప్రసాద్, ఓం శాంతి ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వివరాలను వెల్లడిస్తున్న సిఐ దొర రాజు

నకిలీ నోట్ల కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

నకిలీ నోట్ల చెలామణి చేస్తున్న కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అంగర పోలీస్ స్టేషన్‌లో నిందితులను బుధవారం మీడియా ఎదుట ప్రవేశ పెట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మండపేట రూరల్ సిఐ దొరరాజు, అంగర ఎస్ఐ రవికుమార్ మీడియాకు వెల్లడించారు. మంగళవారం అంగర రైస్ మిల్ ఎదురుగా వున్న బడ్డీ కొట్టులో రాజమహేంద్రవరానికి చెందిన మన్యం వీరవెంకటసత్యసీతారామారావు రూ.500 నోట్ ఇచ్చి సిగరెట్ పెట్టి కొనుగోలు చేశాడు. అతను ఇచ్చిన నోటు నకిలీదిగా షాపు యజమాని కశెట్టి సత్యనారాయణ గుర్తించాడు. స్థానికులు సహాయంతో నిందితుడు సీతారామారావును పట్టుకొని అంగర పోలీసులకు అప్పగించారు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో విజయవాడలోని మరో నిందితుడు వారా నవీన్‌ను పట్టుకున్నారు. అతని నుంచి 44 నకిలీ రూ.500 నోట్లను, ల్యాప్‌టాప్, కలర్ ప్రింటర్, 17 ఎగ్జిక్యూటివ్ బాండ్ పేపర్లు, పెన్ డ్రైవ్, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, నిందితులను కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

కారు ఢీకొని మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - రాజానగరం

కంటి వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వెళు్న్న ఒక మహిళను కారు ఢీ కొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన రాజానగరంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కలవచర్ల గ్రామానికి చెందిన యర్రా మాణిక్యం నేత్ర వైద్య పరీక్షల కోసం బుధవారం జిఎస్ఎల్ ఆసుపత్రికి వెళ్లింది. అక్కడ ఆసుపత్రి ఎదురుగా రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మాణిక్యం(54) అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. దీనిపై ఎస్ఐ నాగార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలో అవిడి రేవు సమీపంలోని పంట కాలువ వంతెన పక్కన గల లాకులు వద్ద ఒక వ్యక్తి బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అవిడి పెదపేటకు చెందిన నామాడి సుధాకర్ అలియాస్ బుజ్జి(40)గా గుర్తించారు. బుజ్జి మృతిపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పోలీసుకలు ఫిర్యాదు చేశారు. కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అయితపూడిలో భారీ చోరీ

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని అయితపూడిలో ప్రముఖ వ్యాపారవేత్త కొల్లు వెంకటేశ్వరరావు ఇంట్లో భారీ చోరీ చోటు చేసుకుంది. సుమారు 140 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు వెంకటేశ్వరరావు కుటుంబం ఈ నెల 14న తిరుపతికి వెళ్లింది. తిరిగి మంగళవారం ఇంటికి చేరుకుంది. ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉండటాన్ని గుర్తించారు. ఆభరణాలను చోరీకి గురైనట్టు తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో పరిసరాలను పరిశీలించి ఆధారాలు సేకరించారు. అలాగే ఎఎస్‌పి దేవరాజ్ పాటిల్‌మనీష్ ఘటన ప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఆయన వెంట సిఐ కృష్ణచైతన్య సిబ్బంది ఉన్నారు.

బైకు పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

బైకు అదుపుతప్పడంతో కింద పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని మురారి గ్రామ శివారు జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. గండేపల్లి ఎస్ఐ శివనాగబాబు తెలిసిన వివరాల మేరకు గండేపల్లి గ్రామానికి చెందిన షేక్ నాగూర్(57) గైట్ కళాశాలలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా బుధవారం ఇంటి నుంచి బైకుపై గైట్ కళాశాలకు బయలుదేరాడు. మురారి గ్రామ శివారు వద్ద వర్షం కురవడంతో బైకు అదుపు తప్పింది. దీంతో అతను రోడ్డుపై పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో వెంటనే ఆయన్ని రాజమహేంద్రవరం జిజిహెచ్‌కు తరలించారు. అప్పటికే నాగూర్ చనిపోయినట్టు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ శివనాగబాబు తెలిపారు.

మంజూరు పత్రం లబ్ధిదారునికి అందిస్తున్న ఎంఎల్ఎ దాట్ల

సిఎం సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు మంజూరు

ప్రజాశక్తి- ఐ.పోలవరం

గుత్తెనదీవి గ్రామానికి చెందిన లంక దుర్గ అనారోగ్య కారణాల రీత్యా ఖర్చుల నిమ్మిత్తం సిఎం సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు మంజూరు అయినట్లు ఉత్తర్వులు వచ్చాయి. దీంతో బుధవారం ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు మురమళ్ల టిడిపి క్యాంప్ కార్యాలయం వద్ద లబ్ధిదారునకు మంజూరైనా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లంకలపల్లి ముని రాజు, చిక్కాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

అయినవిల్లిలో దాతలకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానానికి పలువురు దాతలు బుధవారం విరాళాలు అందజేశారు. వివరాలు ఇవి..

అయినవిల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని బుధవారం అంతర్వేదికి చెందిన పోతురాజు తరుణ్ నాగ సూర్య వెంకట సత్యనారాయణ, జశ్విత్ సూర్య పవన్ కుటుంబ సభ్యులు దర్శించికుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10,001 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటం బహూకరించారు. **మామిడికుదురు :** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు కాకినాడ జిల్లా తూరంగి వాసులు నూజిళ్ళ శ్రీనివాస్ బుధవారం స్వామి వారిని దర్శించి రూ.10 వేలు లు విరాళంగా అందజేశారుని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ వేద ఆశీర్వాదం, స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

అప్పనపల్లిలో దాతకు చిత్రపటం అందిస్తున్న అర్చకులు

విద్యార్థి మిత్ర కిట్లు సకాలంలో అందించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్టాక్ పాయింట్ తనిఖీ చేస్తున్న ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జి.మమ్మీ

విద్యార్థి మిత్ర కిట్ల ను విద్యార్థులకు సకాలంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జి .మమ్మీ ఆదేశించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భద్రపరిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్‌ను బుధవారం ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ మమ్మి పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరానికి రావలసిన స్టాక్ వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు.ఎన్ని పాఠ్యపుస్తకాలు వచ్చాయి, పాఠశాలల వారి రన్ని బెల్ట్స్ అవసరం, వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్చి నాటి యు డైస్, పాఠశాలల పునవ్యవస్థీకరణ ప్రకారం కిట్లు అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థి నమోదు ను పెంచుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 6 నుంచి 18 సంవత్సరాలు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వివరాలను సేకరించి, వారిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయ్యే విధంగా చూడాలని సూచించారు. అదే విధంగా పిఎం శ్రీ పథకం ఏ ఏ కంపోనెంట్ కు ఎన్ని నిధులు వచ్చాయి, ఏ విధంగా ఖర్చు చేశారు, ప్రస్తుతం జరుగుతున్న పనుల తీరు అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో బివివి.సుబ్రహ్మణ్యం, ఎంఎకె.భీమా రావు, మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఉదయ భాస్కర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, మిస్ కో-ఆర్డినేటర్, సిఆర్ఎంటి లు, భవిత సెంటర్ ఉపాధ్యాయులు, పిటిఐ లు తదితరులు పాల్గొన్నారు.

డి ఎం హెచ్ఒ కార్యాలయం లో సాధారణ ప్రసవాల పై సమీక్ష సమావేశం

సాధారణ ప్రసవాలపై సమీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సాధారణ ప్రసవాల పెంపుకు వైద్యులు కృషి చేయాలని ప్రభుత్వ గైనకాలజిస్ట్ డాక్టర్ సత్యవేణి సూచించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని ఆడిటోరియం హాలు నందు బుధవారం జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎం దుర్గా రావు దొర అధ్యక్షతన ప్రయివేటు సుపత్రుల యాజమాన్యాలకు, గైనకాలజిస్ట్ లకు సాధారణ ప్రసవాల పై జరిగిన సమీక్షా సమావేశానికి డాక్టర్ సత్యవేణి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు ఆసుపత్రుల్లో అత్యధిక సిజెరియన్ ప్రసవాలు జరగడం గుర్తించమని, సిజెరియన్ ప్రసవాల వలన ఎక్కువ మాతృత్వ మరణాలు సంభవించడమే కాకుండా తల్లి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సిజెరియన్ ప్రసవాలు అత్యధికంగా జరిగే ప్రయివేటు ఆసుపత్రులను గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి సిహెచ్.భారత లక్ష్మి, డాక్టర్ టికె.శ్రీనివాసరావు, డాక్టర్ బివివి.సత్యనారాయణ, కె.వీరబాబు, ఎన్ రవి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎంపిటిసి సభ్యుడు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - ఆలమూరు

గుమ్మిలేరుకు చెందిన వైసిపి ఎంపిటిసి యార్లగడ్డ రమేష్ చౌదరి బుధవారం టిడిపిలో చేరారు. కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పార్టీ శ్రేణుల మధ్య రమేష్ చౌదరికి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు మద్దతుగా టిడిపిలో చేరినట్లు రమేష్ చౌదరి విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో ఆలమూరు డిసి అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, నేతలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తరలింపును అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి - కె.గంగవరం

కె.గంగవరం పోలీస్ స్టేషన్ వద్ద నిలిచిన ఇసుక లారీలు

మండలంలోని మసకపల్లి, కోటగుంట, పాతకోట ప్రాంతాలను అక్రమంగా ఇసుక తరలిపోతుందని గ్రామస్తుడు కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యం ఫిర్యాదు మేరకు బుధవారం మైనింగ్ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు .బిల్లులు లేకుండా వెళ్తున్న లారీలను వాహనాలును కె. గంగవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ విషయమై లోతుగా పరిశీలన జరిపించి ఈ అక్రమ ఇసుక గుత్తేదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి.నారాయణమూర్తి, కోటిపల్లి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు కోరుతున్నారు. పాతకోటలో మైనింగ్ అధికారులు సుజాత రెవెన్యూ అధికారులు లారీలను సీజ్ చేసి కె.గంగవరం పోలీస్ స్టేషన్ తరలించారు. దీనిపై ఎస్ఐ జానీ భాషా ను వివరణ కోరగా మైనింగ్ శాఖ అధికారులు బిల్లు లేని లారీలను తీసుకొని వచ్చి అప్పగించారని, దీనిపై శాఖ పరమైన చర్యలు మైనింగ్ తీసుకుంటారని ఆయన వివరించారు.

ఎంపి హరీష్‌కు సిఎం అభినందన

ప్రజాశక్తి - అమలాపురం

కాశ్మీర్ పర్యాటక ప్రాంతం పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడులను, పాకిస్థాన్ దురాగతాలను వివరిం చేందుకు అంతర్జాతీయ వేదికగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అఖిలపక్ష విదేశీ బృందాలు ఏర్పాటుచేశారు. ఈ బృందాల్లో సభ్యుడైన అమలాపురం ఎంపి గంటి హరీష్ బాలయోగిని సిఎం చంద్రబాబు అభినందించారు. ఈ నెల 24 వ తేదీ నుంచి జూన్ నెల 5వ తేదీ వరకూ ఈ పర్యటన జరగనున్నట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు బుధవారం తెలిపాయి.

పార్లమెంట్‌ను సమావేశ పరచాలి

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత నెలలో జరిగిన పహల్గాం దాడి ఘటనపై పార్లమెంట్‌లో సమావేశం ఏర్పాటు ప్రతిపక్షాలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు అన్నారు. పట్టణంలో గిడుగు రుద్రరాజు నివాసం వద్ద బుధవారం భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరులతో సమావేశంలో గిడుగు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా పహల్గాంలో జరిగిన సంఘటనలో ఇప్పుడు వరకు ఉగ్రవాదులను పట్టుకోవాల్సిన బాధ్యత కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, నెల కావస్తున్న ఇప్పటివరకు ఒక్క ఉగ్రవాదిని కూడా ఎందుకు పట్టుకోలేదో కాంగ్రెస్ పార్టీ తరపున మేం అడుగుతున్నామన్నారు. దీనిపై ప్రజలకు కూడా తెలియజేయవలసి ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం పూర్తిగా చేయవలసిన బాధ్యతలను నెరవేర్చటలేదని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్షాలకు తెలియజేయవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఒంటెద్దు పోకడతో ముందుకు పోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు శ్రీనివాస్, కెకెసి అధికార ప్రతినిది పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి, అయితాబత్తుల సుభాషిని, యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని దర్శించుకున్న కస్టమ్స్ కమిషనర్

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం భీమేశ్వరుని స్వామిని ఆలయాన్ని కస్టమ్స్ కమిషనర్ రమేష్‌కుమార్ బుధవారం దర్శించు కున్నారు. ఆయనకు దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఇక్కడ స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. స్వామివారి ప్రసాదాలు, జ్ఞాపిక ను స్వీకరించారు.

CHANGE OF NAME

I, MOHAMMAD SOFIYA KHAN, W/o Mohammad Azeem Khan and Residing at D.No.7-13-5, Pentu Saheb Street, Nidadavole, E.G.Dist., I have Changed my name from SHAIK SOFIYA (OLD NAME) to MOHAMMAD SOFIYA KHAN (NEW NAME). Henceforth I am being called as MOHAMMAD SOFIYA KHAN for all purposes.

హైస్కూల్ ప్రహరీ నిర్మించాలి

ప్రజాశక్తి - మండపేట

రిలే నిరాహార దీక్ష చేస్తున్న శ్రీవాణి

కేశవరం లోని హైస్కూల్ ప్రహరీ నిర్మించాలని సామాజిక కార్యకర్త వల్లూరి శ్రీవాణి బుధవారానికి 34 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆమె శ్రీ వాణి 'ప్రజాశక్తి'కి తెలిపిన వివరాలు ప్రకారం మండపేట రూరల్ కేశవరంలోని హైస్కూల్ 8.62 ఎకరాల విస్తీర్ణం గల భూమిలో 1960 లో నిర్మించారు. ఇందులో కొంతమేర ఆటస్థలం గాను, కొంతమేర విద్యార్థులకు విద్యాభ్యాసం భవనాలు నిర్మించారు. అయితే కాలక్రమేణా నాయకుల అండదండలతో పలువురు తమ స్వార్థ ప్రయోజనాలు చూసుకొని సుమారు 32 కుటుంబాల వారు హైస్కూల్‌కు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేసుకున్నారని ఆమె తెలిపారు. గ్రామస్తుల పిల్లలు విద్యాభ్యాసం కోసం, పాఠశాల కోసం కేటాయించిన ఈ భూమిని తక్షణమే సర్వే చేయించి హైస్కూల్‌కు పూర్తి రక్షణగా నాలుగు వైపులా ప్రహరీ నిర్మించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే ఇది ఇలా ఉండగా బుధవారం డిఇఒ ఈ హైస్కూల్ సందర్శనకు వచ్చినప్పటికీ కనీసం నా సమస్య ఏమిటని అడక్కుండానే దొడ్డిదారిన వెళ్లిపోయారనీ శ్రీవాణి అన్నారు. ఇంత జరుగుతున్న అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారుల హైస్కూల్ ఉన్నతికి కషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అధికారులను కలిసిన నర్సరీ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజాశక్తి - కడియం

సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, ఇతర ప్రతినిధులు బుధవారం జిల్లా పరిశ్రమల అభివృద్ధి శాఖ అధికారి వాణిధర్, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ సత్యనారాయణలను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత అధికారులకు మొక్కలు అందించే అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోలి బ్యాగ్స్ ఫ్యాక్టరీ, ప్లాంట్స్ ప్యాకింగ్ యూనిట్స్, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

వెంకన్న ఆభరణాల తనిఖీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి దాతలు సమర్పించిన బంగారం, వెండి ఆభరణాలు బుధవారం దేవదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి బి .పల్లం రాజు ,ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు, దేవస్థాన సిబ్బంది తనిఖీ నిర్వహించారు. రూ.6.85 కోట్ల విలువ చేసే 7 కేజీల 421 గ్రాముల 162 మిల్లీల బంగారం, రూ.2 కోట్ల 22 లక్షల విలువ చేసి 183 కేజీల 339 గ్రాముల 808 మిల్లీలు వెండి ఉన్నట్లు ఆలయ డిసి తెలిపారు...

వెంకన్నను దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు సత్యనారాయణ

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిరిని బుధవారం రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు ఆయనకు ముందుగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాల తో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష ప్రశాంతం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో బుధవారం జరిగని టెన్త్ సప్లిమెంటరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 18 పరీక్షా కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. మొత్తం 904 విద్యార్థులకు హిందీ పరీక్షకు 486 మంది హాజరయ్యారు. ఇంగ్లీష్ పేపర్ పరీక్ష 28 పరీక్షా కేంద్రాలలోను ప్రశాంతంగా జరిగాయి. ఓపెన్ స్కూల్ పదవ తరగతి అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలో భాగంగా తెలుగు పరీక్షకు 235 విద్యార్థులకు 110 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్మీడియట్ అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలో భాగంగా రసాయన, ఆర్థిక శాస్త్రం పరీక్షలు జరిగాయి. మొత్తం 384 విద్యార్థులకు గాను 253 మంది విద్యార్థులు హాజరయ్యారని డిఇఒ కె.వాసుదేవరావు తెలిపారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది

మాకే కుమారి, భర్త: మత్స విష్ణువు, టి చల్లపల్లి, పరపేట వాసిని. ది 17-05-2025న నేను నా **పాస్‌పోర్ట్ నెం. పి 6293291** గల పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయినది. వెంటనే పాస్‌పోర్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

మాకే కుమారి, భర్త: మత్స విష్ణువు,
డోర్ నెం.3-8, పర పేట,
టి చల్లపల్లి, ఉప్పలగుప్తం మండలం,
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.81436 80616

ప్రకటన

కీ॥శే॥ కేశనకుర్తి రాజేష్ (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం, ఏ.వేమవరం గ్రామ కాపురస్తులు కేశనకుర్తి లక్ష్మణరావు, S/o. వెంకటేశ్వరరావు వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా సోదరుడు **కేశనకుర్తి రాజేష్,** S/o. వెంకటేశ్వరరావు, ఏ.వేమవరం గ్రామంలో మా ఇంటి వద్ద 24-10-2023 సం॥రంలో మరణించారు. వీరి మరణం ఏ.వేమవరం గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: కేశనకుర్తి లక్ష్మణరావు
S/o. వెంకటేశ్వరరావు, ఏ.వేమవరం,
అమలాపురం మండలం
సెల్: 9032466452

బహిరంగ పత్రికా ప్రకటన

మా క్లయింట్ అనగా **Smt. Y.S.V.Satyaveni,** W/o. BPT A Prasad, R/o. D.No. 3-44, Chollangi Village Tallarevu Mandal, East Godavari District అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియచేయునది ఏమనగా:

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని మా క్లయింట్ 02-11-2005 సంవత్సరం తేదీన **అయినాల వెంకట రమణ** అనువారి వద్ద రిజిస్టర్ క్రయ దస్తావేజు రీత్యా క్రయం పొంది స్వాధీనం పొంది యున్నారు. సదరు ఆస్తిని **అయినాల వెంకట రమణ అనువారు భేరి నాగేశ్వరరావు** గారి వద్ద నుండి రిజిస్టర్ దస్తావేజు రీత్యా క్రయం పొందియున్నారు. సదరు **భేరి నాగేశ్వరరావు అనువారు రిజిస్టర్ క్రయ దస్తావేజు రీత్యా శ్రీమతి కలగర సూర్యకాంతం** గారి వద్ద క్రయం పొంది యున్నారు.

మా క్లయింట్ ను నష్ట పరచాలనే ఉద్దేశ్యంతో మరియు ఆస్తిని కాజేయలనే ఉద్దేశ్యంతో భేరి నాగేశ్వరరావు మరియు బోనం వెంకట నరసింహారావు అను వారలు లాలూచి పడి యీ దిగువ షెడ్యూల్ ఆస్తికి అక్రమ దస్తావేజులు తయారు చేసి, బోనం వెంకట నరసింహారావు అనువారు సదరు అక్రమ దస్తావేజుతో ఆస్తిపై తన హక్కు నిర్ధారించమని మరియు నా దస్తావేజును రద్దు చేయమని మహారాజశ్రీ కొవ్వూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు O.S. No. 271/2005 నంబరున దావా దాఖలు చేయగా సదరు దావాను శ్రీ కోర్టు వారు విచారణ జరిపి ది.27-09-2016 న సదరు దావాను డిస్మిస్ చేస్తో నా దస్తావేజు చెల్లుతుందని తీర్పు యిచ్చినారు. అందుపై బోనం వెంకట నరసింహారావు మహారాజశ్రీ కొవ్వూరు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు అప్పీలు A.S.No. 90/2016 నంబరున దాఖలు చేయగా సదరు అప్పీలు విచారించి శ్రీ కోర్టు వారు ది. 26-12-2024 నాడు క్రింది కోర్టు వారి తీర్పుని కాయపారుస్తూ అప్పీలు కొట్టివేసినారు. క్రింది కోర్టు వారి ఖర్చులు మరియు అప్పీలు కోర్టు వారి ఖర్చులు నాకు చెలయించమని తీర్పు చెప్పి యున్నారు. అదే విధంగా బోనం వెంకట నరసింహారావు మరియు చెలంకూరి భావన్నారాయన కలసి లాలూచి పడి నాపై దాఖలు చేసిన A.T.C.No. 31/2005 ను కూడా ది. 30-09-2009 న డిస్మిస్ చేసియున్నారు.

బోనం వెంకట నరసింహారావు అనువారు పై జరిగిన విషయములు, మరియు కోర్టు తీర్పులు మరుగు పరచి ఈ దిగువ షెడ్యూల్ దాఖల భూమిని అక్రమ లభ్యం పొందే ఉద్దేశ్యముతో తప్పుడు దస్తావేజులు సృష్టించుటకు మరియు ప్రజలను మోసగించుటకు ప్రయత్నం చేస్తున్నట్టు నా క్లయింట్ నకు తెలియ వచ్చినది. కనుక యావన్మంది ప్రజలుకు తెలియ చేయునది ఏమనగా యీ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తి నా క్లయింట్ యొక్క స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నదని మరియు అందుపై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరిపినను అవి నా క్లయింట్‌ను ఏవిధంగానూ Bind చేయవని మరియు యీ దిగువ షెడ్యూల్ ఆస్తి విషయమై నిజాలు ప్రజలకు తెలియ చేయాలనే ఉద్దేశ్యంతో మరియు ప్రజలు నష్టపోకూడదని యీ ప్రకటన జారీ చేయడమయినది.

PROPERTY SCHEDULE

West Godavari District (Now East Godavari District), Kovvur Mandal, Kovvur Sub-Registry, in Dommeru Grama Panchayathi Board, Dommeru Village, 4th ward, near Door No.4-25, Zeroyathi Dry R.S.No.508 full extent of Ac.6.44 cents in it southern side Ac..095 cents equivalent to 4598 square yards vacant site bounded on:-

EAST: Land of Kalagara Radha Krishna Prasad, **SOUTH:** Land of Kalagara Hanumantha Rao. **WEST:** Land of Pendyala Narendranadh Chowdary. **NORTH:** Remaining land of Bonam Venkata Narasimha Rao in the same survey number.

Within the above said boundaries an extent of 4,598 square yards of vacant residential site with all its easementary and necessity rights.

IV RAMANA MURTHY,
PVS S SARMA,
Kovvur
21-05-2025
Advocates, Kovvur-534 350.